
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం
2 జూన్
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# అధికారులది ఆకాంక్షా..!!

**రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని కీలక విభాగాల్లో ఉన్న అధికారులు దూరంగా ఉంటున్నారా? అనే పలు సందేహాలను ఆ పార్టీ నేతలు వ్యక్తం చేస్తున్నారు. జరుగుతున్న పరిణామాలను ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు. కొంతమంది పోలీస్ అధికారులు, కీలకమైన విభాగాల్లో పనిచేస్తున్నవారు ధీమాగా ఉంటున్నారా? కావాలనే ఇలా ప్రవర్తిస్తున్నారా అనేదానిపై సవాలక్ష సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులు రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటుందో ఆ పార్టీకి ఎక్కువ శాతం అనుకూలంగా ఉండటం ఆనవాయితీగా వస్తోంది. ఇప్పుడు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో అధికార పార్టీ ఫెయిల్యూర్ అయిందా అని అనుమానాలు వస్తున్నాయి..**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

- కీలక అధికారుల్లో సందేహాలు దేనికి సంకేతం
- ప్రభుత్వం ఫెయిల్యూర్ అయ్యిందా
- వర్గాలుగా చీలిపోయిన ఉద్యోగులు



అధికారులు ఏపీలో ఒక అధికార పార్టీకి ఎపుడూ జరగని విధంగా వైసీపీ విషయంలో జరిగింది. ఉన్నత స్థాయి అధికారుల నుంచి పోలీస్ వ్యవస్థ కూడా వైసీపీని పూర్తిగా దూరం పెట్టేసింది. ఇది ఎన్నడూ ఎక్కడా జరగని పరిస్థితి. అది కూడా పోలింగ్ కి కొద్ది రోజుల ముందు నుంచే కావడం విశేషం. సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీ వైపే అధికార గణాలు ఉంటాయి. అలాగే చివరి దాకా పోలీస్ బలగాలూ కొమ్ము కాస్తాయి. మరి వైసీపీ ప్రభుత్వ ఫెయిల్యూర్ నా లేక వారి అంచనాలు తప్పాయా లేక వ్యూహాలలో తడబాట్లు ఉన్నాయా అన్నది తెలియదు కానీ వైసీపీని పవర్ లో ఉండగానే బేఖాతరు చేసే పరిస్థితి ఏర్పడింది. కేవలం 23 సీట్లు వచ్చాయని అయిదేళ్ల పాటు గేలి చేసిన టీడీపీ, అదే విధంగా నోటా కంటే తక్కువ ఓట్లు అన్న బీజేపీ పార్టీ పెట్టి పదేళ్ళు అయినా ఏమీ సాధించలేదు అన్న విమర్శలు ఎదుర్కొన్న జనసేన పోలింగ్ రోజున పూర్తి ఆధిపత్యం చలాయించాయి. అధికారులు పోలీసు వర్గాలు అంతా కూటమి మాటనే ఎక్కువగా విన్నారు అని ప్రచారం సాగింది. ఇక పల్నాడు జిల్లాలో అయితే చెప్పనవసరం లేదు. అలాగే సత్తెనపల్లి, గురజాల, తిరుపతి, చంద్రగిరి, జమ్మలమడుగు, తాడిపత్రి వంటి చాలా చోట్ల చూస్తే అధికార పార్టీ కార్యకర్తలను పరుగులు పెట్టించారు. ఇవన్నీ పోలింగ్ రోజూ తరువాత జరిగిన ఉదంతాలు. ఇక చూస్తే అధికార వర్గాల విధేయతలు కూడా ఒక్కసారిగా మిగతా 3వ పేజీలో



## పోస్టల్ బ్యాలెట్ ఓట్లను ఈసీ మార్గదర్శకాల ప్రకారం లెక్కించాలి

### జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు పార్లమెంట్, శాసన సభ నియోజకవర్గాలకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఈసిఐ మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా లెక్కింపు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపంలో గుంటూరు పార్లమెంట్ మరియు శాసన సభ నియోజకవర్గాలకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుపై విధులు కేటాయించిన సిబ్బందికి నిర్వహించిన హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వ్యాలిడేషన్ కు సంబంధించి ఎన్నికల కమిషన్ తాజాగా జారీ చేసిన మార్గదర్శకాలపై కౌంటింగ్ సిబ్బంది పూర్తి అవగాహన కలిగి వుండాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు సక్రమంగా సత్వరమే లెక్కింపు కోసం సహాయక సిబ్బందిని కూడా నియమించడం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ఈవియం ఓట్లను లెక్కింపు చేసినంత సులభతరం కాదన్నారు. పోస్టల్ బ్యాలెట్ వ్యాలిడేషన్ ప్రక్రియపై ఎన్నికల కమిషన్ వారు క్షుణ్ణంగా ప్రతి అంశంపై వివరంగా నిబంధనలు వివరించడం జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ వారి గైడ్ లైన్స్ ను దృష్టిలో పెట్టుకొని ఓట్ల లెక్కింపు సక్రమంగా సత్వరమే అయ్యేటట్లు నిర్వహించాల్సి వుంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, ఐటి నోడల్ అధికారి రఘు, రిటర్నింగ్ అధికారులు, సహాయక విధులు కేటాయించిన ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.



## ఓట్ల లెక్కింపునకు

# వర్సిటీ వద్ద పక్కా ఏర్పాట్లు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల సార్వత్రిక ఎన్నికలఓట్ల లెక్కింపుకు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా ఏర్పాట్లు సిద్ధం చేయటం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో డైక్ మెన్ ఆడిటోరియం బాలమోహన్ దాస్ హాలులో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటరులో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ తూషార్ దూదీ తో కలసి ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై మీడియా వారితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం మరియు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల సార్వత్రిక ఎన్నికల మిగతా 3వ పేజీలో

- జూన్ 4న ఓట్ల లెక్కింపు
- విస్తృత పోలీస్ బందోబస్తు ఏర్పాటు
- ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం
- కౌంటింగ్ హాల్స్ విస్తృతంగా ఏర్పాటు

# UGC NET PAPER - I Teaching and Research Aptitude Previous Questions

**1.Which of the following set of statements best describes the nature and objectives of teaching ?Indicate your answer by selecting from the code.**

(a) Teaching and learning are integrally related.

(b) There is no difference between teaching and training.

(c) Concern of all teaching is to ensure some kind of transformation in students.

(d) All good teaching is formal in nature.

(e) A teacher is a senior person.

(f) Teaching is a social act whereas learning is a personal act.

Code :(1) (a), (b) and (d)
(2) (b), (c) and (e)
(3) (a), (c) and (f)
(4) (d), (e) and (f)

**2.Which of the following learner characteristics is highly related to effectiveness of teaching ?**

(1) Prior experience of the learner
(2) Educational status of the parents of the learner
(3) Peer groups of the learner
(4) Family size from which the learner comes.

**3.In the two sets given below Set - I indicates methods of teaching while Set-II provides the basic requiremen ts for success/effectiveness. Match the two sets and indicate your answerby choosing from the code :**

**Set - I** **Set - II**

(Method of teaching) (Basic require ments for success/effectiveness)

(a)Lecturing (i)Small step presenta tion with feedback provided

(b)Discussion in groups

(ii)Production of large number of ideas

(c)Brainstorming (iii)Content delivery in a lucid language

(d)Programmed Instructional (iv)Use of teaching-aidsprocedure (v)Theme based interaction among participants

Code : (a) (b) (c) (d)
(1) (i) (ii) (iii) (iv)
(2) (ii) (iii) (iv) (v)
(3) (iii) (v) (ii) (i)
(4) (iv) (ii) (i) (iii)

4. From the list of evaluation procedures given below identify those which will be called 'formative evaluation'. Indicate your answer by choosing from the code :

(a)A teacher awards grades to students after having transacted the course work.

(b)During interaction with students in the classroom, the teacher provides correctivefeedback.

(c)The teacher gives marks to students on a unit test.

(d)The teacher clarifies the doubts of students in the class itself.

(e)The overall performance of a students is reported to parents at every three monthsinterval.

(f)The learner's motivation is raised by the teacher through a question-answer session.

Code :(1) (a), (b) and (c)
(2) (b), (c) and (d)
(3) (a), (c) and (e)
(4) (b), (d) and (f)

**5.Assertion (A) :All teaching should aim at ensuring learning.**

**Reason (R) :All learning results from teaching.**

Choose the correct answer from the following code :

(1)Both (A) and (R) are true, and (R) is the correct explanation of (A).

(2)Both (A) and (R) are true, but (R) is not the correct explanation of (A).

(3)(A) is true, but (R) is false.(4)(A) is false, but (R) is true.

**6.There are two sets given below. Set - I specifies the types of research, while Set - II indicatestheir characteristics. Match the two and give your answer by selecting the appropriate code.**




Set - I Set - II

(Research types) (Characteristics)

(a)Fundamental research(i)Finding out the extent of perceived impact of anintervention

(b)Applied research(ii)Developing an effective explanation through theory-building

(c)Action research(iii)Improving an existing situation through use ofinterventions

(d)Evaluative research(iv)Exploring the possibility of a theory for use in varioussituations

(v)Enriching technological resources

Code :
(a) (b) (c) (d)
(1) (ii) (iv) (iii) (i)
(2) (v) (iv) (iii) (ii)
(3) (i) (ii) (iii) (iv)
(4) (ii) (iii) (iv) (v)

**7. Which of the sets of activities best indicate the cyclic nature of action research strategy ?**

(1) Reflect, Observe, Plan, Act
(2) Observe, Act, Reflect, Plan
(3) Act, Plan, Observe, Reflect
(4) Plan, Act, Observe, Reflect

**8.Which of the following sequences of research steps is nearer to scientific method ?**

(1)Suggested solution of the problem, Deducing the consequences of the solution, Perceivingthe problem situation, Location of the difficulty and testing the solutions.

(2)Perceiving the problem situation, Locating the actual problem and its definition,Hypothesizing, Deducing the consequences of the suggested solution and Testing thehypothesis in action.

(3)Defining a problem, Identifying the causes of the problem, Defining a population,Drawing a sample, Collecting data and Analysing results.

(4)Identifying the causal factors, Defining the problem, Developing a hypothesis, Selectinga sample, Collecting data and arriving at generalizations and Conclusions.

**9.The problem of 'research ethics' is concerned with which aspect of research activities ?**

(1)Following the prescribed format of a thesis
(2)Data analysis through qualitative or quantitative techniques
(3)Defining the population of research
(4)Evidence based research reporting

**10.In which of the following activities, potential for nurturing creative and critical thinking isrelatively greater**

(1) Preparing research summary
(2) Presenting a seminar paper
(3)Participation in research conference
(4) Participation in a workshop

**11.Which of the following set of statements best represents the nature and objective of teachingand learning ?**

(a)Teaching is like selling and learning is like buying.

(b)Teaching is a social act while learning is a personal act.

(c)Teaching implies learning whereas learning does not imply teaching.

(d)Teaching is a kind of delivery of knowledge while learning is like receiving it.

(e)Teaching is an interaction and is triadic in nature whereas learning is an activeengagement in a subject domain.

Code :
(1) (a), (d) and (e)
(2) (b), (c) and (e)
(3) (a), (b) and (c)
(4) (a), (b) and (d)

**12.From the list given below identify the learner characteristics which would facilitate teaching-learning system to become effective.**

Choose the correct code to indicate your answer.

(a)Prior experience of learner
(b)Learner's family lineage
(c)Aptitude of the learner
(d)Learner's stage of development
(e)Learner's food habits and hobbies
(f)Learner's religious affiliation

Code :(1) (a), (c) and (d)
(2) (d), (e) and (f)
(3) (a), (d) and (e)
(4) (b), (c) and (f)

**13.Assertion(A): All teaching implies learning.**

**Reason (R): Learning to be useful must be derived from teaching.**

Choose the correct answer from the following :

(1)Both (A) and (R) are true and (R) is the correct explanation of (A).

(2)Both (A) and (R) are true but (R) is not the correct explanation of (A).

(3)(A) is true, but (R) is false.

(4)(A) is false, but (R) is true.

**14.On the basis of summative tests, a teacher is interpreting his/her students, performance interms of their wellness life style evident in behaviour. This will be called :**

(1) Formative testing
(2) Continuous and comprehensive evaluation
(3) Norm - referenced testing
(4) Criterion - referenced testing

**15.Which one of the following is a key behaviour in effective teaching ?**

(1) Using student ideas and contribution
(2) Structuring
(3) Instructional variety
(4) Questioning

**16.Which of the following research types focuses on ameliorating the prevailing situations ?**

(1) Fundamental Research
(2) Applied Research
(3) Action Research
(4)Experimental Research

**Answers**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. 3 | 2. 1 | 3. 3 | 4. 4 | 5. 3 | 6. 3 |
| 7. 4 | 8. 3 | 9. 4 | 10.4 | 11. 2 | 12. 1 |
| 13.3 | 14. 4 | 15. 3 | 16.3 | | |

# సామాజిక న్యాయ సాధనే లక్ష్యంగా ఉద్యమిద్దాం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

సమస్త జీవన రంగాలలో అణగారిన వర్గాలకు చెందిన బీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనారిటీలకు, తమ జనాభా దామాషా మేరకు వాటా కోటాలను కేటాయించి, ఉన్నత వర్గాలతో సమాన స్థాయిలో అభివృద్ధి చెందేలా, అన్ని వర్గాల సాధికారతకు కృషి చేయడమే సామాజిక న్యాయమంటూ,ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కేసన శంకరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఏవో కొన్ని పదవులు కొద్దిమంది అట్టడుగు వర్గ నాయకులకిచ్చి, కొద్దిపాటి లబ్ధిని చేకూర్చే సంక్షేమ పథకాలను అమలు జరిపినంత మాత్రానే అణగారిన వర్గాలకు సామాజిక న్యాయాన్ని అందించినట్లుగా భావించరాదన్నారు. అలాగే పలు ప్రాజెక్టులు, పరిశ్రమలు, పెద్ద పెద్ద భవంతులతో మహానగరాలను నిర్మించినంత మాత్రాన పేదలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరిగినట్లుగా భావించరాదన్నారు. దేశ జనాభాలో 85 శాతం గా ఉన్న బలహీనవర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ లందరికీ విద్య-వైద్యం,వర్తక- వాణిజ్య, పారిశ్రామిక రంగాలు, వ్యవసాయం, ఇతర సామాజిక వనరులన్నింటిలోనూ, సామాజిక, రాజకీయ,ఆర్థిక రంగాలన్నింటిలోనూ, తమ జనాభా దామాషా మేరకు వాటా కోటాలను



కేటాయించి,సమగ్ర అభివృద్ధి జరిగినప్పుడే, సామాజిక న్యాయం అందించబడినట్లుగా, అదే నిజమైన మానవాభివృద్ధిగా మనందరం భావించాలని శ్రీ కేసన తెలియజేశారు. కానీ ఈనాడు భారత్ లోని అణగారిన వర్గాల ప్రజలను ఓటు బ్యాంకుగానే రాజకీయ పార్టీలు చూస్తున్నాయి తప్ప, సామాజిక న్యాయాన్ని మాత్రం అందించడం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట,ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరో మాటగా అధికార-ప్రతిపక్ష పార్టీలు, అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయాన్ని అందించే విషయంలో మాట మార్చుతున్నారే తప్ప, చిత్తశుద్ధితో అమలుకు

### కేసన శంకరరావు

ఎవరూ పూనుకోవడం లేదన్నారు. ఇటీవల పార్లమెంట్ ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టంలో, అణగారిన వర్గాలకు చెందిన బీసీ మహిళకు సబ్ కోటా నిచ్చేలా సవరణ ప్రతిపాదనకు గాని, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుకు గాని, బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుకు గాని, చట్టసభల్లో బీసీల రిజర్వేషన్ల గురించి గానీ, ఏ రాజకీయ పార్టీ పార్లమెంటులో నిలదీయక పోవడాన్ని అన్ని ఆధిపత్య కుల- సంపన్న వర్గ పార్టీలు తమ కుటిల రాజనీతి నైజాన్ని బయటపెట్టుకున్నాయని బీసీ సమాజం భావిస్తుందన్నారు. పంచాయితీ నుండి పార్లమెంట్ వరకు అన్ని విధాన నిర్ణయక సంస్థలన్నింటిలోనూ అణగారిన వర్గాలకు తమ జనాభా దామాషా మేరకు స్థానాలు కల్పించబడ్డప్పుడే రాజకీయంగా సామాజిక న్యాయం జరిగినట్లు అవుతుందన్నారు.అందుకే మహాత్మ జ్యోతిబా ఫూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల ఆలోచనల మేరకు" సామాజిక న్యాయ సాధనే లక్ష్యంగా బీసీలు, మిగతా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలందరినీ కలుపుకొని, ఐక్యంగా ఉద్యమిద్దామని శంకర రావు పిలుపునిచ్చారు.

# ఓట్ల లెక్కింపునకు వర్సిటీ వద్ద పక్కా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఓట్ల లెక్కింపు ప్రక్రియ జూన్ 4వ తేది ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి 30 మంది అభ్యర్థులు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 132 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారని, ఓట్ల లెక్కింపు ఆచార్యనాగార్జున యూనివర్సిటీలోని ఐదు విభాగాలలో జరుగుతుందన్నారు. ఆచార్యా నాగార్జున యూనివర్శిటీలోని ఆర్కిటెక్చర్ మరియు ప్లానింగ్ కాలేజీ విభాగంలో తాడికొండ , సివిల్ అండ్ మెకానికల్ విభాగంలో మంగళగిరి, తెనాలి, ప్రత్తిపాడు, ధర్మల్ సైన్స్ ల్యాబ్ బ్లాక్ లో పొన్నూరు , ఈసిఇ ఈఈఈ బ్లాక్ లోగుంటూరు తూర్పు , గుంటూరు పశ్చిమ నియోజకవర్గాల కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి కౌంటింగ్ హాల్ లో అసెంబ్లీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపుకు 14 టేబుల్స్ , సంబంధించిన పార్లమెంట్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు 14 టేబుళు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుకు సెంట్రల్ బ్లాక్ లో 14 టేబుళ్ళు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కౌంటింగ్ హాల్స్ లో మెస్ లు టేబుళ్లు, ఏజెంట్స్, ఆర్వో లకు టేబుళ్ళు, కంప్యూటర్లు, ఫలితాల వివరాలు ఎప్పటికప్పుడు అందించటానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయటం జరిగిందన్నారు. తొలుత గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ఉదయం 8.00 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం మే 13వ తేది నుంచి ఈవీఎం లనుస్ట్రాంగ్ రూంలలో జాగ్రత్తగా నిల్వ చేసి మూడెంచల పటిష్ట భద్రత కల్పించటం జరిగిందన్నారు. మొదటి లెవల్ లో సీఆర్పీఎఫ్, తరువాత ఆర్మ్డ్ రిజర్వు ఫోర్సు, పోలీసులు భద్రత కల్పించటం జరిగిందన్నారు. ఈవీఎంలు, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుకు 1075 ఉద్యోగులను మొదటి ర్యాండమైజేషన్ ద్వారా నియమించటం జరిగిందని వీరికి మొదటి విడత శిక్షణను అందించామన్నారు. కౌంటింగ్ సిబ్బందికి జూన్ మూడవ తేదిన రెండవ ర్యాండమైజేషన్ చేసి అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించి రెండవ విడత శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. జూన్ 4వ తేదిన రిటర్నింగ్ అధికారులు అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించిన కౌంటింగ్ సిబ్బందికి మూడవ విడత ర్యాండమైజేషన్ చేసి టేబుళ్ళు కేటాయించటం జరుగుతుందన్నారు. కౌంటింగ్ ప్రక్రియ, ఏర్పాట్లపై పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియచేయటం జరిగిందని, ప్రతి కౌంటింగ్ టేబుల్ కు అభ్యర్థులు ఒక ఏజెంట్ ను నియమించుకోవచ్చున్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం భద్రత ఉన్న ప్రజాప్రతినిధులు, ప్రస్తుత మంత్రులు, శాసనసభ్యులు మినహా ఎవరినైనా అభ్యర్థులు కౌంటింగ్ ఏజెంట్లుగా నియమించుకోవచ్చున్నారు. ఇప్పటికే అభ్యర్థులందరూ కౌంటింగ్ ఏజెంట్లను నియమించుకోవటం జరిగిందన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులందరూ స్ట్రాంగ్ రూం ల వద్ద ఏర్పాటు చేసి సీసీ కెమారాల లైవ్ ఫీడ్ ను డైక్ మెన్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నుంచి పరిశీలించుకోవటం జరుగుతుందని, ఫిజికల్ గా కూడా అభ్యర్థులు స్ట్రాంగ్ రూం లను పరిశీలించుకునే అవకాశం కల్పించటం జరిగిందన్నారు. కౌంటింగ్ కు ముందు రోజు నుంచే జిల్లాలో 144 సీఆర్పీసి సెక్షన్ విధించటం జరుగుతుందని, జూన్ 3 సాయంత్రం నుంచే మద్యం అమ్మకాలు నిలిపివేయటం జరుగుతుందన్నారు. బాణాసంచా అమ్మకాలు నిలిపివేయటం జరిగిందని, విజయోత్సవ ర్యాలీ నిర్వహించరాదని అభ్యర్థులకు ఇప్పటికే స్పష్టంగా తెలియచేయటం జరిగిందన్నారు. అభ్యర్థులందరూ నిర్దేశించిన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. పోలింగ్ ఏజెంట్లకు గుర్తింపు కార్డులు ఇవ్వటం జరుగుతుందని, కౌంటింగ్ కేంద్రం వద్ద నిర్దేశించిన ప్రాంతాల్లోనే వాహనాలను నిలిపి సంబందిత కౌంటింగ్ కేంద్రానికి ఏజెంట్లు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. పార్కింగ్, కౌంటింగ్ హాల్స్ కు చేరుకునే మార్గాలను తెలియచేస్తూ బోర్డులను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కౌంటింగ్ హాల్స్ లోకి పోటీలో ఉన్న అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బంది మొబైల్ ఫోన్లు అనుమతించరని , కౌంటింగ్ హాల్స్ వెలుపల మొబైల్ ఫోన్లు ఉంచటానికి ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. కౌంటింగ్ హాల్స్ లోకి పెన్ను, పేపరు మాత్రమే అనుమతించటం జరుగుతుందన్నారు.

జిల్లా ఎస్పీ తుషార్ డూడీ మాట్లాడుతూ ఓట్లు లెక్కింపు నేపథ్యంలో 2500 మంది పోలీసులతో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ప్రీ కౌంటింగ్ ఏర్పాట్లలో భాగంగా శనివారం మధ్యాహ్నం నుంచే సమస్యాత్మక ప్రాంతాల్లో పికెట్లు, మొబైల్ పార్టీలు, క్యూఆర్టీ టీంలు కొనసాగుతాయన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఇప్పటికే మూడంచెల భద్రత ఉందని, కౌంటిగ్ రోజు నాలుగో అంచె భద్రత ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి పాస్ ఉన్నవారిని మాత్రమే అనుమతించటం జరుగుతుందని, ఆచార్య నాగర్జున యూనివర్సిటీ వచ్చే జాతీయ రహదారిసర్వీస్ రోడ్డు వద్దే వాహనాలను తనిఖీ చేసి ఒక డ్రైవరు తో పాటు పాసులు ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించటం జరుగుతుందన్నారు. పాసులు లేని వారిని వాహనాల్లోను అనుమతించరని, వాహనాలను నిర్దేశించిన ప్రాంతాల్లోనే పార్కింగ్ చేయాలన్నారు. శాంతి భద్రతలకు సంబంధించి జిల్లాలో 115 పికెట్ పాయింట్లు, 70 మొబైల్ పార్టీలు, 56 చెక్ పోస్టులు , 28 క్యూఆర్టీ టీంలు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సు, స్ట్రైకింగ్ ఫోర్సు, రిజర్వు ఫోర్సు సిద్దం చేయటం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటికే 144 సెక్షన్, 30 యాక్ట్ అమలు జరిగిందని, డ్రై డే కూడ డిక్లైర్ చేయటం జరిగిందన్నారు. శనివారం వచ్చే ఎగ్జిట్ ఫలితాలపైన వీధుల్లో ర్యాలీలు, సంబరాలు నిర్వహించరాదన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసే వరకు ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు నిర్వహించరాదన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవటం జరగుతుందని, కేసులు నమోదు చేస్తామన్నారు. అదే విధంగా జిల్లాలోని సంఘ విద్రోహ శక్తులు, రౌడీషీటర్లను, ఎన్నికల రోజు వాదనలకు దిగిన వారిపైనా ప్రత్యేక నిఘా ఉంటుందని వారిని అవసరమైతే ముందస్తుగా అదుపులోకి తీసుకోవటం జరుగుతుందన్నారు. జిల్లాలో పోలింగ్ రోజు తరహా కౌంటింగ్ ప్రశాంత వాతవరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలన్నారు.

## అలరించిన భక్తి సంగీత విభావరి

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్**



స్థానిక డొంకరోడ్డు బృందావన క్షేత్రంలో హనుమత్ జయంతి సందర్భంగా శనివారం స్వరరాగ సుధ ఆధ్వర్యంలో జరిగిన భక్తి సంగీత విభావరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. గాయకులు కె.వి. సాయిబాబా శర్మ, ఆర్.పియల్. నరసింహారావులు తమ గాత్రధారణలో పలు భక్తిగీతాలను శ్రావ్యంగా ఆలపించారు. కీబోర్డుపై రామకృష్ణ, తబలాపై షణ్ముఖశర్మ వాయిద్య సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి పక్షాన జగన్నాధరావు, వేదవతిలు కళాకారులను ఘనంగా సత్కరించారు.

## సుందరమైనది సుందరకాండ

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్**



రామాయణం మహాకావ్యం లోని సుందరకాండ అత్యంత సుందరమైనదని ప్రముఖ సాహితీవేత్త నోరి నారాయణమూర్తి అన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై హనుమత్ జయంతి సందర్భంగా శనివారం సుందరకాండలోని హనుమత్ వైభవంపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. నారాయణమూర్తి ప్రవచిస్తూ సుందరకాండలోని ప్రతి అంశాన్ని వాల్మీకి మహర్షి సుందరంగా వర్ణించారన్నారు. హనుమంతుని యొక్క శక్తిసామర్థ్యాలను ఎవరైన గుర్తు చేస్తే గాని గుర్తుకు రావన్నారు. స్వామికి విశేష అభిషేకాలు, నాగవల్లి దళార్చన, అర్చనలు, అలంకరణ జరిగాయి. సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ అధ్యక్షులు బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతులు, పుట్టగుంట ప్రభాకర్, రత్నకుమారి దంపతులు, కమీటి సభ్యులు పాల్గొన్నారు.

## లాలుపురంలో హనుమాన్ జయంతి వేడుకలు




**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు రూరల్ మండలం లాలుపురం గ్రామం జై హనుమాన్ నామంతో శనివారం పులకించి పోయింది. గ్రామంలోని పాటిమీద, వెల్లివెల్లివారి పాలెం ప్రాంతంలోని ఆంజనేయస్వామి ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు అలంకారాలను ఏర్పాటు చేశారు. స్వామి వారి కళ్యాణం మహోత్సవాన్ని కన్నుల పండుగగా జరిపారు. ఈ సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించారు. శ్రీ సీతారామ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అధికారులది ఆకాంక్షా..!!

(మొదటి పేజీ తరువాయి)

మారిపోయాయని అమరావతిలోని సెక్రటేరియట్ సాక్షిగా చెబుతున్నారు. అక్కడ ఉద్యోగ వర్గాలు కూడా చీలిపోయాయి. కూటమికి బాహాటంగా మద్దతు ఇచ్చే సెక్షన్ ఓపెన్ అయిపోయింది. ఉన్నతాధికార వర్గాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోంది అని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే పోలీసు వర్గాలలో కూడా చర్చ సాగుతోంది. కూటమితో సాన్నిహిత్యం నెరిపేందుకు చాలా మంది అధికారులు మొగ్గు చూపిస్తున్నారు అని అంటున్నారు. ఇలా చాలా ప్రచారం అయితే సాగుతోంది. ఇక ప్రతిపక్ష పాత్రలోకి వైసీపీ వచ్చేసిందా అన్నట్లుగా ఆ పార్టీ నేతలు మీడియా ముందుకు వచ్చి చేస్తున్న ఆరోపణలు వ్యవస్థల మీద గొంతు చించుకుంటున్న తీరు అన్నీ అంతా చూస్తున్నారు. అయినా వైసీపీ వేదన అరణ్య రోదన అవుతోంది అని అంటున్నారు. మరి వై నాట్ 175 అని వైసీపీ స్లొగన్స్ ఇచ్చి రంగంలోకి దిగింది. ఎన్నికలు పూర్తి అయిన తరువాత కూడా ఐప్యాక్ టీం తో మీటింగ్ పెట్టిన జగన్ 151 కంటే ఎక్కువ సీట్లనే ఈసారి గెలుస్తున్నామని చెప్పారు. మరి ఇన్ని చెప్పినా కూడా అధికార వర్గాలలో నమ్మకం లేదా అన్నదే చర్చగా ఉంది. కూటమి వైపు వారు చూడడం, వచ్చేది కూటమే అని బలంగా విశ్వసించడం బట్టి చూస్తూంటే జూన్ 4న ఫలితాలే ఈ చిక్కు ముడిని విప్పాలని అంటున్నారు. ఏది ఏమైనా అధికారంలో ఉన్న ఒక ప్రభుత్వం విషయంలో యంత్రాంగంలోని కీలక వ్యక్తులు వ్యవహరిస్తున్న తీరు మాత్రం సర్వత్రా చర్చనీయాంశం అవుతోంది. పొరుగున ఉన్న తెలంగాణాలో కేసీఆర్ ప్రభుత్వం రాజీనామా చేసేంతవరకూ మెజారిటీ అఫీషియల్ సెక్షన్లు అన్నీ వెంట ఉండి పనిచేశాయి. మరి ఏపీలో అటువంటి సీన్ లేదు అంటే తేడా భారీగా ఎక్కడో కొడుతోంది అని అంటున్నారు.

# ముగిసిన బ్రంహోత్సవాలు

గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్



స్థానిక ఏటుకూరు బైపాస్ రోడ్డు శ్రీ సువర్చలా సమేత అభయాంజనేయ స్వామి ఆలయ 22వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం వైభవంగా ముగిశాయి. హనుమత్ జయంతి పురస్కరించుకొని వేదపండితులు రామ్‌కుమార్ శర్మ బృందం ఆధ్వర్యంలో మూలవిరాట్‌కు మాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, విశేష పూజలు, అలంకరణ జరిగాయి. పలు రకాల హోమ ద్రవ్యాలతో మహాపూర్ణాహుతి నిర్వహించారు. 79 కిలోల లడ్డును పరుశు యాదవ్ వేలంపాటలో దక్కించుకున్నారు. సువర్చలా సమేత ఆంజనేయస్వామికి శాంతి కళ్యాణం నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. మాజీమంత్రి కన్నాలక్ష్మీనారాయణ, టి.డి.పి. నాయకుడుల డాక్టర్ బి. రామాంజనేయులు, యం.యల్.సి. లేళ్ళ అప్పిరెడ్డి, జనసేన నాయకుడు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, లాలుపురం రాము తదితరులు స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అతిథులను ఆలయ కమిటి సభ్యులు స్వామి శేషవస్త్రాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని ఆలయ కమిటి సభ్యులు పర్యవేక్షించారు.

## ఈసెట్ ఫలితాలలో జి.వి.ఆర్ విద్యార్థులప్రతిభ




**గుంటూరు, మేజర్ న్యూస్ :** మే నెల 8వ తేదీన జరిగిన ఏపీ ఈసెట్ ఫలితాల్లో జి.వి.ఆర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని సంస్థ డైరెక్టర్ తురక వీరయ్య తెలిపారు. కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగం నుండి జె.వెంకటేశ్వర్లు 132 మార్కులతో రాష్ట్రస్థాయిలో 60వ ర్యాంకు, ఎం. దీపిక 218, సి.హెచ్.సారక 345,కె.రోహిణి 381,షేక్.వనిష్మా 619,ఎం.లహరి 918,సి.హెచ్ రాజశేఖర్ రెడ్డి 944 ర్యాంకులను సాధించగా, కెమికల్ విభాగం నుండి తెలంగాణ ఈ సెట్లో రాష్ట్రస్థాయి లో 51 వ ర్యాంకు ఏపీలో 206 ర్యాంకును, సాధించినట్లు ఆయన తెలియజేశారు. ఈసీఈ బ్రాంచ్ నుండి ఎస్.వెంకటరమణ, ఏపీ రాష్ట్ర 297,జి.రమ్యశ్రీ 74 4,షేక్. నాగూర్ భాష 916, జి.హరికృష్ణ 982,కే.భావన 1006 ర్యాంకులను సాధించినట్లుఆయన చెప్పారు. సివిల్ బ్రాంచ్ నుండి ఎం. జైరాజ్ 975 ర్యాంకును, మెకానికల్ బ్రాంచ్ నుండి సూర్య రోహిత్ 712 ర్యాంకులను సాధించినట్లు ఆయన తెలియజేశారు.ఉత్తమ ర్యాంకులను సాధించి విద్యార్థులను ప్రొఫెసర్ రత్నబాబు, డైరెక్టర్ వీరయ్య,స్ఫూర్తి కాంపిటేషన్ డైరెక్టర్ శివన్న రమణ,స్పోకెన్ ఇంగ్లీష్ అధ్యాపకులు ఓ.శ్రీనివాస్ ఈసెట్ అధ్యాపకులు వి.అమల దాస్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు కలిగిన ఇద్దరు అరెస్ట్




**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్ :** కమీషనర్ ఆఫీస్ మంగళగిరి వారి సమాచారం మేరకు గుంటూరు సెబ్ అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వరరావు ఆదేశాలు మేరకు మత్తు పదార్థాలు కలిగిన ఇరువురు వ్యక్తులను శనివారం గుంటూరు సెబ్-2 పోలీసులు అరెస్ట్ చేశారు. చుట్టుగుంట కూడలి వద్ద ఎండిఎంఏ మత్తు పదార్థం కలిగిన గుంటూరు కెవిపి కాలనీ కి చెందిన సయ్యద్ ఆసిఫ్ అలీ, శ్రీనివాసరావు పేటకు చెందిన పసుపులేటి భాను ప్రకాష్ లను సీఐ బి లత, ఎస్సై రహిమాన్, స్టేట్ టాస్క్ ఫోర్స్ సిఐ బాను సత్యనారాయణలు ఆధ్వర్యంలో అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.18 వేలు విలువైన మత్తు పదార్థం, రెండు సెల్ ఫోన్లు, ఒక బైకు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ లత తెలిపారు.

## శ్రీ మణికంఠ మెడికల్స్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలోని ఏటి అగ్రహారం ఒకటో లైన్ శ్రీ మణికంఠ మెడికల్స్ ఆధ్వర్యంలో శనివారం చుట్టుగుంట వాకింగ్ ట్రాక్ లో ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా పలువురికి ఉచితంగా షుగర్, బిపి పరీక్షలు నిర్వహించారు. వైద్యులు ఉచితంగా సలహాలు, సూచనలు అందించారు. తమ మెడికల్ షాపుల్లో అన్ని రకాల మందులు అందుబాటు ధరల్లో దొరుకుతాయని, ఉచితంగా హోమ్ డెలివరీ అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు ఒలివా, త్రివేణి, నవ్య, సాగర్ తేజ, ఫార్మసిస్టులు సుమంత్, శ్యామ్, కుష్బూ తదితరులు పాల్గొన్నారు.

**ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా వెయ్యికిపై మెడికల్ షాపులు ఉన్నాయి.ఈ షాపుల్లో విచ్చలవిడిగా మందుల అమ్మకాలు అడ్డగోలుగా ఔషధాల అమ్మకాలు సాగుతున్నా ఔషధ అధికారులు ఏమాత్రం పట్టించుకోవటం లేదు. జ్వరం వస్తే డోలో 650 వేసుకుంటే తగ్గిపోతుంది.. దీని ధర రూ.2లు.. అదే జ్వరం వచ్చిందని మెడికల్ షాపునకు వెళితే రూ.100కు తగ్గకుండా బాదేస్తారు.. జ్వరానికి వందఎందుకంటారా.. మరి వచ్చినకొనుగోలుదారుడిని రూ.2లతో వదిలేస్తారా.. ఎంతో కొంత రాబట్టవద్దు.. అదీ ఇదీ అని రూ.100పైనే బిల్లు చేస్తారు. ఆ మందులు వేసుకుంటే తగ్గక చస్తుందా.. ఎందుకంటే అందులో ఒకటి డోలో 650 ఉండనే ఉంటుంది. మరి మిగిలిన మందులెందుకంటారా అదే మెడికల్ షాపుల వ్యాపార రహస్యం..**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



# మందులోళ్లకు డబ్బు జబ్బు

- మెడికల్ వ్యాపారుల దందా
- రోగులపై మోయలేని భారం
- కొనలేక లబో దిబో మంటున్న రోగులు
- సాధారణ మందుల ముసుగులో జనరిక్
- మోసపోతున్న కొనుగోలుదారులు

జలుబు చేస్తే మాన్‌టెక్ ఎల్‌సీ, సెట్రోజన్.. ఈ రెండు రకాల టాబ్లెట్లు రూ. 20లు..రోజులో ఉదయం ఒకటి.. సాయం త్రం ఒకటి చొప్పున రెండు రోజులు వేసుకుంటే.. జలుబు మటుమాయం.. అంటే రెండు రోజులకు సుమారు రూ. 40లు ఖర్చు అవుతుంది. అదే మెడికల్ షాపునకు వెళ్లి చూడండి.. నాలుగు రకాలకు తగ్గకుండా మందులు ఇచ్చేస్తారు. బిల్లు చూస్తే రూ .200లకు తగ్గదు. ఇలా ఏదైనా సరే మందుల షాపునకు వెళ్లామా ఇక అంతే.. ఆ దోపిడీకి అంతే ఉండదు.. పావలా టాబ్లెట్‌ను ఏ మాత్రం బెరుకు.. భయం లేకుండా రూ.10లకు అమ్మేస్తారు.. ఎందుకంటే ప్రతి టాబ్లెట్‌పై ధర ఉండదు.. ధర ఉన్న టాబ్లెట్లు ఇవ్వరు. మొత్తం 10 టాబ్లెట్స్‌కు కలిపి ఒక చోటే ఎమ్మార్పీ ? ధర ఉంటుంది. ఆ ధర లేకుండా మందులు కట్ చేసి అమ్మేస్తారు. దీంతో కొనుగోలుదారుడికి అసలు ధర ఎంతనేది తెలియదు. ఏదోఇచ్చారువేసుకున్నాం.. తగ్గింది కదా ఇక చాల్లే అని వదిలేస్తాడు. అసలు దోపిడీ అంతా ఇక్కడే జరుగుతోంది". నేడు రోగి రోగంతో కాదు.. మందులు కొనలేకచచ్చిపోతున్నాడు.. ఇదీ ఒక సీనియర్ డాక్టర్ చెప్పిన మాట..ఇది ముమ్మాటికి నిజం.. ఎందుకంటే మెడికల్ షాపుల మాయాజాలం అంతా ఇంతా కాదు.. రోగులను జలగల్లా పట్టి పీడించేస్తున్నారు.. ఏదైనా దీర్ఘకాలిక రోగం వచ్చిందా సామాన్యుడి బతుకు అంతే.. నెలవారీ చింతే.. మందులు కొనలేక.. మెడికల్ షాపు వద్ద బిల్లు కట్టలేకలబోదిబోమంటాడు.. మందు వేసేకోక పోతే ప్రాణాలు పోతాయ్.. అలాగని మందులు కొంటే ఇంట్లో గడవదు.. చివం కు చాలా మంది ప్రాణాలనే బలిపెడుతున్నారు .

**జిల్లాలోని గ్రామాల నుంచి**

పట్టణాల వరకు ప్రతి చోట కొంత మంది మెడికల్ షాపుల యజమానులు రోగులను అడ్డదారిన దోచేస్తు న్నారు. వాడే మందులపై అవగాహన లేక పోవడాన్ని మెడికల్ మాఫియా అలుసుగా తీసుకుంటుంది. దీంతో సామాన్యుల, మధ్య తర గతి నుంచి దోపిడీకితెగబడుతున్నారు. గుంటూరు, తెనాలి, పొన్నూరు, చిలకలూరిపేట, సత్తెనపల్లి. బాపట్ల పట్టణాలతో పాటు పలు గ్రామాలు, మండల కేంద్రాల పరిధిలోని మెడికల్ షాపుల యజమానులు కొందరు ప్రజల బలహీన తలను అడ్డం పెట్టుకుని మెడికల్ మాఫీ యాగా విజృంభించారు. మెడికల్ షాపుల వ్యాపారం లాభసాటిగా ఉండ దంతో విచ్చల విడిగా వెలుస్తున్నాయి. ఒక్క గుంటూరు నగరంలో సుమారు 400, నరసరావుపేటలో 200లకు పైగా షాపులు ఉంటాయి. దీంతోపాటు , ఉమ్మడి జిల్లాలో మిగిలిన మండలాల్లో 100, ఇక డెల్టా లోని అన్ని మండలాల్లో పరిశీలిస్తే ప్రతిమండలంలో సుమారు 10 పది నుంచి 15 వరకు, మెడికల్ షాపులు ఉంటాయి. ఎంత లేదన్నా మైనర్ గ్రామానికి రెండు చొప్పున ఉం టాయి. అయినా ఎవరి వ్యాపా రం వాళ్లది.ఎందుకంటే కొంత మంది ఆర్ఎంపీ డాక్టర్లను అడ్డం పెట్టుకుని వ్యాపారం చేస్తారు. మరి కొన్ని చోట్ల ఏకంగా ఆర్ఎంపీ డాక్టర్లే మెడికల్ షాపులు పెడుతున్నారు.

**జనరిక్.. మందుల జాడ ఎక్కడ?**

మందుల షాపుల్లో మోసాలుఇంతింతికాదయా.. ఇది నిజం. డాక్టర్లు రోగికి రాసే నాలుగు రకాల మందుల్లోను రెండు రకాల మందులు మాత్రమే బ్రాండెడ్ కంపెనీలవి ఇచ్చి మిగిలిన రెండు మందులు జనరిక్ మందులను అంట కట్టేస్తున్నారు. ఎందుకంటే ధరలో వ్యత్యాసమే కారణం. బ్రాండెడ్ కంపెనీకి చెందిన రక్తపోటును తగ్గించే 15 టాబ్లెట్ల షీటు ఎంఆర్‌పీ రూ.346లు ఉండగా అదే జనరిక్ మందులు 15 టాబ్లెట్లు ఎంఆర్‌పీ రూ.300లు ఉంటుంది. ఇది ప్రభుత్వం జనరిక్ పేరుతో రూ.150లకే మెడికల్ ఏజెన్సీలకు సరఫరా చేస్తూ అదే ధరకు విక్రయించాలని ఆదే శాలు జారీ చేసింది. మెడికల్ షాపు యజమాని ఎంఆర్‌పీ రూ.300లకు విక్రయి స్తాడు.అంటే ఆ ఒక్క షీట్‌లోనే రూ.150 లాభం అన్నమాట.. ఇలా కొందరు మెడికల్ షాపుల యజమానులు జనరిక్ మెడి సిన్ అడ్డం పెట్టుకుని దోచేస్తు న్నారు. ప్రజలకు ఏది జనరిక్ ఏది బ్రాండెడ్ తెలి యక పోవడంతో దోపిడీకితెగబడుతున్నారు. మరో పక్క ఇంటిం టికి తిరిగి వైద్యం చేసే ఆర్ఎంపీలు, పీ ఎంపీలు కొందరు ఈ జనరిక్ మెడిసిన్‌ను పరిమితికి మించి కొనుగోలు చేసి మధ్య,పేద వర్గాలకు ఖరీదైన మందుల పేరు తో విక్రయిం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో గతంలో అధికారులు తనిఖీ చేసి కొంతమంది పీఎంపీ వైద్యులు,ఆర్ ఎంపీల వద్ద సుమారు రూ. లక్ష విలువైన రెండు వందల రకాల ఔషధాలను స్వాధీనం చేసుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి కొన్ని మెడికల్ షాపుల్లో పనికిమాలిన రెండో రకం మందులు ఉన్న సంగతి డ్రగ్స్ అధికారులకు తెలిసినా లంచాల గుంజి వదిలేస్తున్నట్లు సమాచారం. కొన్ని మెడికల్ షాపుల్లో వారు విక్రయించే మందులకు సంబంధించి సరైన ధ్రువపత్రాలు లేకపోవడం పరిమితికి మించి మందులు నిల్వ ఉండడంతో అప్పుడప్పుడు నామ్ కే నాస్తిగా.కేసు లు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారు. సిబ్బంది కొరతను బూచిగా చూపి మెడికల్ షాపుల్లో అధికారులు తనిఖీలు చేయడం లేదు...మందుల వ్యాపారం కరోనా ముందు.. కరోనా తర్వాత అని చూడాలి.. ఎందుకంటే కరోనా తర్వాత చిన్న చిన్న మెడికల్ షాపుల వాళ్లు కూడాకోటీశ్వరులై పోయారు.. ఎందుకంటే తల పోటు వస్తే మెడిసిన్.. జ్వరం వస్తే మెడిసిన్.. జలుబు చేస్తే మెడిసిన్.. కరోనా భయం కారణంగా మందులు వాడని వాళు లేరంటే అతిశయోక్తి కాదు.దీనికి ఇదే ఉట నిదర్శనం..కరోనాకు ముందు జిల్లాలోని ఒక గ్రామానికి చెందిన వ్యక్తి రూ. 50 వేలు అప్పు చేసి మెడికల్ షాపు పెట్టాడట. కరోనా రెండేళ్లు ముగిసేసరికి రూ. 50 లక్షల ప్రాఫిట్‌లోకి వచ్చేశాడట.. ఈ ఒక్క ఉదాహరణ చాలు.. మెడికల్ షాపుల వ్యాపారం ఎంత లాభసాటి అనేది. మరో పక్క ఔషధ నియంత్రణ శాఖ (డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్) ప్రభుత్వ నిబంధనల ప్రకారం మందుల షాపులపై నిత్యం తనిఖీలు చేయాలి. జిల్లాల విభజన తరువాత ఎక్కడా తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. దీంతో మెడికల్ వ్యాపారం విచ్చలవిడిగా సాగిపోతోంది.

# ఐతానగర్ లో కార్డెన్ సెర్చ్ - 25 వాహనాలు స్వాధీనం

**తెనాలి, మేజర్ న్యూస్ :** ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తల చర్యలలో భాగంగానే కార్డెన్ సెర్చ్ నిర్వహించామని తెనాలి టూ టౌన్ సిఐ ఏ.సుధాకర్ తెలిపారు.ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ రమేష్ పర్యవేక్షణలో పట్టణంలోని ఐతానగర్ లో తెనాలి పట్టణం, రూరల్ పోలీసులు 50 మంది సిబ్బందితో కార్డెన్ అండ్ సెర్చ్ శనివారం నిర్వహించారు.పత్రాలు లేని 25 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఉదయం



నుంచి మొదలైన ఈ తనిఖీలు అనుమానంగా ఉన్న ప్రాంతాలలో తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సిఐ సుధాకర్ మాట్లాడుతూ వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు చూపించి స్టేషన్ కు వచ్చి వాహనాలు తీసుకోవచ్చని అదేవిధంగా అనుమానితులపై నిరంతర నిఘా ఉందని హెచ్చరించారు.రాబోయే ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు ఉన్నతాధికారుల ఆదేశాలతో ఈ తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు.ఈ తనిఖీలలో వన్ టౌన్ సిఐ దశరథరామయ్య,రూరల్ ఎస్ఐ కోటేశ్వరరావు, పట్టణ,రూరల్ పోలీసులు ఉన్నారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే
# కఠిన చర్యలు తప్పవు: జిల్లా ఎస్పీ






పల్నాడు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్

ప్రజలందరూ ఎన్నికల ఫలితాల అనంతరం సంయమనం పాటించాలి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పనులు చేస్తే సహించేది లేదు- పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపీఎస్. అన్నారు. పోలీసు సిబ్బంది లో మనోధైర్యాన్ని నింపుతూ, ప్రజలకు పోలీసులపై నమ్మకాన్ని కలిగిస్తూ సుమారు 500 మంది సాయుధ బలగాలతో సత్తెనపల్లి టౌన్‌లో ఏర్పాటు చేసిన మెగా ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్న పల్నాడు జిల్లా కలెక్టర్ లత్కార్ శ్రీకేష్ బాలాజీరావు ,పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపీఎస్. ర్యాలీ అనంతరం సత్తెనపల్లి బస్టాండ్ సెంటర్లో ఏర్పాటుచేసిన సభలో ఎస్పీ గా?మాట్లాడుతూ. జిల్లాలో 144 సెక్షన్ మరియు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఎక్కడ కూడా ముగ్గురు(3)కంటే ఎక్కువ మంది గుమికూడా రాదని అలా గుమికూడిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. విజయాంతరం ఎటువంటి ఉత్సవాలకు, ర్యాలీలకు, బాణాసంచా పేల్చుటకు, సభలు నిర్వహించడానికి వీలులేదని తెలియజేశారు. కౌంటింగ్ సంబంధించి కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని అందరిని పూర్తిస్థాయిలో తనిఖీ చేసి పంపుతామని తెలియజేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద అణువణువు సీసీటీవీ కెమెరాల పరిరక్షణలో ఉన్నాయని అదే విధంగా అసాంఘిక శక్తుల కదలికలను గుర్తిం చుటకు డ్రోన్లను కూడా ఉపయోగిస్తామని తెలియజేశారు. కౌంటింగ్ కు వచ్చే ఏజెంట్లకు బ్రీత్ అనలైజర్ తో టెస్ట్ చేసి లోపలికి అనుమతిస్తామని తెలియజేశారు. జిల్లాలో రాష్ట్ర పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ లు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ లతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలియజేశారు.జిల్లాలో ఏ పెట్రోల్ బంకు లోను విడిగా పెట్రోలు, డీజల్ అమ్మరాదని వారికి ముందస్తుగా నోటీసు ఇవ్వడం జరిగిందని అలా కాక విడిగా పెట్రోల్ అమ్మితే వారిపై చట్ట పప్రకారం చర్యలు తీసుకొని అట్టి పెట్రోల్ బంకులు సీజ్ చేస్తామని తెలియజేశారు. జిల్లాలో ఎన్నికలకు సంబంధించి మొత్తం 161 కేసులు కట్టడం జరిగింది దీనిలో ఇప్పటివరకు 1321 మందిని అరెస్టు చేయడం జరిగింది మిగిలిన వారిని కూడా వీలైనంత త్వరగా అరెస్టు చేస్తాము దీనికి సంబంధించి ప్రత్యేక టీములను ఫామ్ చేసి ఉన్నాయని తెలియజేశారు. అదేవిధంగా ఇప్పటివరకు జిల్లాలో 382 రౌడీ షీట్స్ ఓపెన్ చేయడం జరిగినది. అసాంఘిక శక్తులను గుర్తించుటకు జిల్లాలో ప్రతిరోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేస్తున్నాము. అదేవిధంగా ఇప్పటివరకు 120 వాహనాలను సీజ్ చేసి 102 CrPC కేసులు కట్టడం జరిగినది. ఎన్నికల సమయంలో ట్రబుల్ మంగర్స్ గా గుర్తించి బైండోవర్ చేయగా అందులో సుమారు 250 మంది బైండోవర్ నీ ఉల్లంఘించడం జరిగినది వీరిని మెజిస్ట్రేట్ ముందు ప్రొడ్యూస్ చేసి వీరి చేత ఆ బాండ్ అమౌంటును కట్టించడం లేదా వాళ్ళ ఆస్తులు జప్తు చేయడం జరుగుతుంది లేనిపక్షంలో వారంట్ తీసుకొని జైలుకు పంపడం జరుగుతుంది. సోషల్ మీడియాలో రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడి వీడియోలు గాని ఆడియోలో గాని సామాజిక మాధ్యమాల్లో పెట్టి శాంతిభద్రకు విఘాతం కలిగించినట్లయితే అటువంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొని జైలుకు పంపడం జరుగు తుంది.నేరాలను అదే పనిగా చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై జిల్లా బహిష్కరణ కొరకు ప్రపోసల్స్ రెడీ చేస్తున్నాము. ప్రజలు ఎటువంటి నేరాలలో పాల్గొనరాదని, మీ భవిష్యత్ నాశనం చేసుకోవద్దని, మీరు కేసుల్లో ఉంటే బెయిల్ కోసం మీ ఆస్తులు అమ్ముకోవాలి, మీరు ఇతర దేశాలకి చదువుల కోసం వెళ్లలేరు అని శ్రీ ఎస్పీ తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, ప్రజలను రెచ్చగొట్టి శాంతి భద్రతలకు భంగం కలిగించాలని ప్రయత్నిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించడం జరిగినది. అనంతరం అమరావతి చేరుకుని పోలీస్ స్టేషన్ వద్ద సమస్యాత్మక గ్రామాల నుండి వచ్చిన సుమారు 200 మంది ట్రబుల్ మంగర్స్ కి మరియు ఎన్నికల నేరాలలో ఉండి బెయిల్ పై బయటకొచ్చిన ముద్దాయిలకు ఎస్పీ కౌన్సిలింగ్ ఇస్తూ జాగ్రత్తగా ఉండాలని లేనియెడల రౌడీ షీట్స్ ఓపెన్ చేయడం జరుగుతుందని వారి ఆస్తులను జప్తు చేయిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా అమరావతి గ్రామం నందు ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని వారిని ఉద్దేశించి మాట్లడుతూ ఎన్నికల కౌంటింగ్ అనంతరం ఫలితాల వెలువడిన తరువాత ప్రజలు సంయమనం పాటించాలని చెప్పారు, ప్రజలు కూడా అందుకు సహకరిస్తామని ఎస్పీ గారికి తెలియజేశారు. శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజా స్వేచ్ఛ జీవనానికి ప్రజాప్రతినిధులు,ప్రజలు, మీడియామిత్రులు సహకరించాలని పోలీసువారి ముందస్తు సూచనలు పాటించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సత్తెనపల్లి డిఎస్పి గురునాథ్ రావు ,సత్తెనపల్లి మరియు అమరావతి పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయం జరగకుంటే బాధితుల తరపున పోరాటం చేస్తా



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్

మండలంలోని అబ్బూరు గ్రామంలో 1.54 ఎకరాల వ్యవసాయ భూమికి తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమ రిజిస్ట్రేషన్ చేయించిన వారిపై చర్యలు తీసుకోకపోతే బాధితుల తరుఫున పోరాటం చేస్తామని జైభీమ్ రావ్ భారత్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నగడ్డ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సదరు భూమి యజమాని మరణించినప్పటికీ లేని వ్యక్తి ఉన్నట్లుగా ఆయన వేలిముద్రలతో రిజి స్ట్రేషన్ చేయించడం చూస్తే కార్యాలయం సిబ్బంది చేతివాటం ఉందని ఆరోపించారు. తప్పుడు పత్రాలకు వాత్తాసు పలికి ఆన్ లైన్ చేసిన తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పైన కూడా చర్యలు తీసుకోవాలి కోరారు. గతంలో ఈ భూమికి ఆన్ లైన్ చేయన్నందుకు వీఆర్వో నెత గాని వినోద్ పై తప్పుడు ఆరోపణలు చేసి సదరు వ్యక్తులు ఏసిబికి పట్టి ంచినారని తెలిపారు. ఉద్యోగి, రైతును మోసం చేసిన సదరు వ్యక్తిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో బాధితుల తరపు న న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని విజయ్ కుమార్ పేర్కొన్నారు.

## షాపులు తీస్తే కఠిన చర్యలు



గురజాల, మేజర్‌న్యూస్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా శనివారం సాయంత్రం ఐదు గంటల నుండి ఐదు రోజుల పాటు ఎటువంటి షాపులు తీయడం కానీ, గుంపులు గుంపులుగా ప్రజలు సంచరించడం కానీ చేయరాదని గురజాల సీఐ టి బాలకృష్ణ తెలిపారు. శనివారం సాయంత్రం దగ్గర ఉండి అన్ని దుకాణలను మూసివేయించారు. గొడవలు, విద్వేశాలు రెచ్చగొట్టే విధంగా ఎవరైనా మాట్లాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆహారం లేనివారికి ఆహారాన్ని అందించడమే జనచైతన్య సమితి లక్ష్యం

పెదకూరపాడు, మేజర్ న్యూస్:

ఆహారం లేనివారికి ఆహారాన్ని అందించడమే జన చైతన్య సమితి లక్ష్యమని అన్నదానం మహాదానమని ఫంక్షన్లలో మిగిలిన ఆహారాన్ని వృధా చేయవద్దని జనచైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశి వరావు అన్నారు. పెదకూరపాడు మండలంలోని రామాపురం ప్రసన్నాంజనేయ స్వామి జయంతి సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మిగిలిన ఆహారం గురించి పెదకూరపాడు చెందిన ఆంజనేయ స్వామి భక్తుడు పేర్ల శివ జన చైతన్య సమితి నిర్వాహకులు కోలాటం మాస్టర్ శివకు సమాచారం ఇవ్వడంతో మంచి కార్యక్రమాలలో భాగస్వాములవ్వాలని మిగిలిన ఆహారాన్ని జన చైతన్య సమితి నిర్వాహకులు అక్కడికి వెళ్లి తీసుకువచ్చి మండలంలోని 75 తాళ్లూరు బేడ,బుడగజంగాల కాలనీలో అన్నదాన వితరణ చేపట్టారు. పేదలకు చేయూతను అందించడంలో తమ సంస్థ ఎప్పుడు ముందుంటుందని సాంబశివరావు అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు దాసరి విజయ్ బెన్నిబాబు,మెట్ల గోపి తెలుగు మహిళా నేత మహంకాళి తదితరులు ఉన్నారు. ఏదైనా ఫంక్షన్లలో మిగిలిన ఆహారాన్ని వృధా చేయకుండా సమాచారం ఇస్తే ఆహారాన్ని జన చైతన్య సమితి ద్వారా పేదలకు పంపిణీ చేస్తామని వివరాలకు 9885557987,88677 7767 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సాంబశివరావు కోరారు.



## లక్ష తమలపాకులతో హనుమాన్ జయంతి వేడుకలు




వినుకొండ, మేజర్‌న్యూస్

మండలంలోని విట్టంరాజు పల్లి గ్రామం వద్దగల సాయి బృందావనం చిన్న షిరిడి శాంతి ఆశ్రమ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో హిమాలయ గురుదేవుని ఆశీస్సులతో శని వారం హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈస ందర్భంగా గురుదేవులు మాట్లాడుతూ ఉదయం ఆరు గంటల నుండి ఆంజనేయ స్వామి మూలవిరాట్ విగ్రహానికి అభిషేకములు పూజా కార్యక్రమం జరిపించా మన్నారు.ఎనిమిది గంటలకు లక్ష తమలపాకులతో ఆంజనేయ స్వామి వారికి విశేషంగా అర్చన కార్యక్రమం సహస్రనామార్చన కార్యక్రమం చేయటం జరిగిం దని,మధ్యాహ్నం 12గంటలకు పుష్పాభిషేకములు విశేష హారతులు జరిపించ మన్నారు.అలానే గుడి ఆవరణలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించటం జరిగిందన్నారు.సాయంత్రం 6 గంటల 30 నిమిషాల నుండి మరసటి రోజు ఉదయం 6:30 వరకు 12 గంటల పాటు హనుమాన్ చాలీసా పారాయణం హనుమంత్ బీజాక్షర హోమ కార్యక్రమం జరుగుతుందని, ఆదివారం ఉదయం 6:30 గంటలకు మహాపూర్ణాధి కార్యక్రమం జరుపబడుతుం దని,ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఆంజనేయస్వామి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని గురూజీ తెలిపారు.ఈకార్యక్రమంలో శాంతి ఆశ్రమ ట్రస్ట్ నిర్వాహకులు పెండ్యాల వెంకట మోహన్ రావు,పెండ్యాల వెంకట పుల్లారావు, Cylinder కోటేశ్వరరావు,కొప్పు రావూ రి సుధాకర్,పికాసి,పి సురేష్, జోగిపర్తి స్వామి,మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుగోడలా ఉంటాం: జిల్లా ఎస్పీ







పల్నాడు జిల్లా క్రైమ్, మేజర్‌న్యూస్

ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా అక్రమ మద్యం, మారణాయుధాలను నేరస్తులను గుర్తించడమే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా నాకాబంది– పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ అన్నారు.ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు ఇంకా కొద్ది రోజులే ఉన్నందున జిల్లాలోకి ఎటువంటి అసాంఘిక శక్తులు, అక్రమ మద్యం, మారణాయుధాలు రవాణా కాకు ండా నిలువరించడానికి నిన్న అనగా 31. తేదీ న నాకా బందిని నిర్వహించామని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భ ంగా ఎస్పీ మాట్లాడుతూ..జిల్లా వ్యాప్తంగా 34 పోలీస్ స్టేషన్ల పరిధిలో ముఖ్యమైన ప్రదేశాలలో నాకాబం ది/వాహనాల తనిఖీ చేయడం జరిగిందని ఈ వాహనా తనిఖీ యొక్క లక్ష్యం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయడమే అని ఈ నాకాబందీలో దాదాపుగా 34 పోలీస్ స్టేషన్లో పరిధిలో 500 మంది పైగా పోలీస్ సిబ్బంది, కేంద్ర సాయుద బలగాలు పాల్గొన్నారు అని తెలిపారు. ఈ నాకబందిని అంతర్ జిల్లా చెక్ పోస్ట్, అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ల నం దు భారీ స్థాయి సిబ్బందితో చేయడం జరిగింది. దీనిలో భాగంగా ఎస్పీ గురజాల సబ్ డివిజన్ లోని దాచేపల్లి మండలంలో గల పొందుగల అంత రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీని పర్యవేక్షించినారు. ఈ వాహన తనిఖీల సమయంలో సామాన్య ప్రజలు, మహిళలకు, సీనియర్ సిటిజన్స్ కు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రతి వాహనాన్ని తరువుగా చెక్ చేస్తూ పంపాలని, ఏదైనా అనుమానంగా అనిపిస్తే పై అధికారులకు తెలియజేయాలని చెక్ పోస్ట్ నందు గల సిబ్బందికి సూచించారు. నాకాబంది లో మొత్తంజిల్లాలో 465 బైకులు,6ఆటోలు,3కార్లు సరియైన రికార్డులు చూపించనందున సీజ్చేయడమైనదని ఎస్పీ తెలిపారు. అదేవిధంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయుటకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో లాడ్జిలు, కళ్యాణ మండపాలు, హాస్టల్స్ ని రాత్రి తనిఖీ లు చేయడం జరిగినది మరియు కొత్త వ్యక్తులకు లాడ్జిల్లో హెూటల్స్ లో రూములు ఇచ్చి ఆశ్రయము కల్పించరాదని నోటీసులు ఇవ్వడం జరిగినది. అదేవిధం గా జిల్లాలోని అన్ని బాణాసంచా గూడములకు కౌంటింగ్ నేపథ్యంలో ఎటువంటి బాణాసంచాలు, మందుగుండు సామాగ్రి అమ్మ రాదని 6వ తేదీ వరకు బాణాసంచా గోడాములు/షాపులు మూసివేయాలని నోటీసులు ఇస్తూ, ఎవరైనా పోలీసు వారి సూచనలు పాటించకుండా బాణాసంచాలు అమ్మినట్లు తెలిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశా రు. ఈ రోజున కౌంటింగ్ సెంటర్ అయిన నరసరావు పేట రూరల్ మండలం కాకాని గ్రామం వద్ద గల జేఎన్టీయూ కాలేజీ వద్ద కౌంటింగ్ నిమిత్తం ఏర్పాటు చేసిన బందోబస్తులోని పోలీసు అధికా రులకు సిబ్బందికి ఎస్పీ గారు బ్రీఫింగ్ ఇచ్చినారు. కౌంటింగ్ సెంటర్ లోపల బయట అణువణువు సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ లో ఉన్నదని పాయింట్ పాయింట్ కి బందోబస్తుని ఏర్పాటు చేయడం జరిగినదనీ ఎప్పటి కప్పుడు డ్రోన్ల సహాయంతో కూడా కౌంటింగ్ సెంటర్ వద్ద పరిస్థితిని, ట్రాఫిక్ ని సమస్యా త్మక ప్రదేశాల్లో ప్రజల నడవడికలను చెక్ చేస్తున్నామని తెలియజేశా రు.ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఎటువంటి అవాం ఛనీయ సంఘట నలకు తావు లేకుండా శాంతి భద్రతల కు విఘాతం కలగకుండా చూడడమే పోలీసు వారి ముఖ్య ఉద్దేశమని దీనికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, మీడి యా సోదరులు తమ వంతు సహకారం అందించాలని కోరారు.

## ధర్మ చలివేంద్రం ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ




పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్

పట్టణంలోని కట్టెల సెంటర్ వద్ద ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద హనుమాన్ జయంతి ని పురస్కరించుకొని పులిహోర, స్వీటు, మజ్జిగ పంపిణీ చేశారు. ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో కుల మతాలకతీతంగా ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేసి శ్రీరామనవమి రోజున వడ పప్పు, పానకం పంపిణీ, అలాగే హనుమ జయంతి రోజున పులిహోర, స్వీటు మజ్జిగ పంపిణీ చేశారు.

## కూటమి అధికారంలోకి వస్తుంది

**- వినుకొండ అప్పారావు**



నరసరావుపేట, మేజర్‌న్యూస్

ఆంధ్రప్రదేశ్ లో మే 13న జరిగిన సార్వ తిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీలు, అన్ని సామాజిక వర్గాలు కలిసి తెలుగుదేశం, జనసేన,బిజెపి కూటమి అభ్యర్థులకు ఓటేశారని, జూన్ 4వ తేదీ కౌంటింగ్ రోజు ప్రజా తీర్పు తెలుస్తుందని, నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి ముఖ్య మంత్రి అవుతారని. తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి వినుకొండ అప్పారావు శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, గెలిచినవారు గర్వపడరాదని, ఓడినవారు నిరుత్సాహపడరాదని, గెలిచిన అభ్యర్థులు రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని,రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని నూతనంగా ఏర్పాటు చేయబోయే ప్రభుత్వానికి వినుకొండ అప్పారావు విజ్ఞప్తి చేశారు.

## రంగ రంగ వైభవంగా హనుమాన్ జయంతి ఉత్సవం





వినుకొండ, మేజర్‌న్యూస్

పట్టణంలోని తూర్పు బజార్ రంగనాయక స్వామి గుడి ఆవరణలో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి జన్మదిన వేడుకలుమహిళా భక్తులు ఘనంగా జరుపుకున్నారు.ఈసందర్భముగా మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 108 మంది మహిళలతో హనుమాన్ చాలీసా పారాయణం పటించారు.అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నసంతర్పణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చీటీరాల ప్రసాదు,అన్నా రామకోటయ్య,గజ్జయం సుబ్బారావు,దేశ మల్లికార్జునరావు,మరియు మహిళల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నరసరావుపేట 20 ఏళ్ల చరిత్రను తిరగరాస్తాం: పేరిపోగు దాసు

నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యేగా డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు గెలుపు5000 మెజార్టీతో ఖాయమని తెలుగుదేశం పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి పేరి పోగు దాసు ఒక ప్రకటనలో తెలియజేశారు.పల్నాడు జిల్లా నరసరావుపేటలో 20 ఏళ్ల చరిత్రను తిరగరాశి డాక్టర్ చదరవాడ అరవింద్ బాబు తెలుగుదేశం జెండా ఎగురవేస్తారని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పేరి పోగు దాసు అన్నారు. శనివారం విలేకరులతో దాసు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆశీస్సులతో మళ్లీ 20 ఏళ్ల తర్వాత నరసరావుపేట గడ్డపై చెరుకుదేశం జెండా ఎగరవేస్తున్నామని అన్నారు ఎమ్మెల్యేగా 5000 మెజార్టీతో డాక్టర్ చదలవాడ రవీంద్రబాబు గెలుపొందుతున్నాడని అదేవిధంగా నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా లావు శ్రీకృష్ణదేవరాయలు అత్యధిక మెజార్టీతో గెలుస్తున్నారని అన్నారు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మరియు నరసరావుపేట ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు నాలుగో తారీకు తర్వాత చంద్రబాబు సీఎంగా వస్తారని అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తారని అన్నారు ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగాను, రైతులకు ప్రతి సంవత్సరం 20 వేల రూపాయలు ఇస్తూ ఆదుకుంటారని అన్నారు .అదేవిధంగా ప్రతి కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతున్న ప్రతి విద్యార్థికి 15000 చొప్పున అందించి చదువుకు సహకరిస్తారని అన్నారు. అదేవిధంగా ప్రతి మహిళకు నెలకు 1500 చొప్పున ఇస్తారని తెలిపారు. ఈ సూపర్ సిక్స్ పథకాల వలన తెలుగుదేశం పార్టీ ముందుకు నడుస్తుందని అన్నారు. నరసరావుపేట అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అత్యధిక మెజార్టీతో గెలిచి మంత్రిగా ఉంటారని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్తిక కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు దాసు. ఈ కార్యక్రమంలో మందలపు వెంకట రత్నం , జిల్లా రైతు కార్యదర్శి మామిళ్ళపల్లి ఆదిబాబు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సభ్యులు, ఎలి కచర్ల బెన్ని మునమాక గ్రామ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# ఏపీకి కాబోయే సీఎం చంద్రబాబే
## -యాగంటి మల్లికార్జునరావు

మాచర్ల, మేజర్‌న్యూస్
ఏపీకి కాబోయే సీఎం చంద్రబాబు ఏందని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు అన్నారు. శనివారం హనుమాన్ జయంతి వేడుకలు శనివారం పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాత మాచర్ల లోని ఆంజనేయస్వామి దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరుకున్నారని ఈ నెల 4న వెలువడనున్న ఫలితాల్లో రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో ప్రతి అభ్యర్థి అత్యధిక మెజార్టీలు సాధించి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమన్నారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయలు భారీ మెజారిటీ తో గెలవాలని, అలాగే మాచర్ల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి శ్రీ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మంచి మెజారిటీ తో విజయం సాధించాలని స్వామివారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గాజుల చిన్న వీరాంజనేయులు, బాదన్ భాయ్, బొట్టు కోటేశ్వర రావు, తిక్కా కొండలు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు




పెదకూరపాడు మేజర్ న్యూస్
ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని పల్నాడు జిల్లా ఎస్పీ మల్లికాగార్గ్ అన్నారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలో అమరావతి పోలీస్ స్టేషన్లో ట్రబుల్ మాంగర్లు, సమస్యాత్మక గ్రామాల ప్రజలకు కౌన్సిలింగ్ ఇచ్చారు...ప్రస్తుతం 144 సెక్షన్ అమలులో ఉన్నందున యువత తగాదాల జోలికి వెళ్లవద్దని, కేసు నమోదైతే భవిష్యత్తుకే ఇబ్బంది అని హెచ్చరించారు. అందరూ స్నేహపూరిత వాతావర ణంలో మెలగాలని సూచించారు. గ్రామాల్లో గొడవలకు దిగితే చట్టపర చర్యలను ఎదు ర్కోవాల్సి ఉంటుందన్నారు.

# శరత్ రోలర్ స్కేటింగ్ అకాడమీ ప్రారంభం

గుంటూరు, మేజర్‌న్యూస్
గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్ విజయ డిజిటల్స్ బ్యాక్ సైడ్ నందు శరత్ రోలర్ స్కేటింగ్ అకాడమీ వారిచే నూతన డా. డి.భగీరత్ కుమార్ రోలర్ స్కేటింగ్ రింక్ ను ఆర్ ఎస్ ఎఫ్ ఐ మరియు ఆర్ ఎస్ ఏ జి వారి సహాయ సహకారాలతో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు గా పి.తోమాసయ్య ఏపీ ఆర్ ఎస్ ఏ జనరల్ సెక్రటరీ , డాక్టర్. డి.దుర్గాప్రసాద్ చైర్మన్ ఆర్ఎస్ఎకెడి, పి.శ్రీకాంత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ఎజి పాల్గొన్నారు. థామసయ్య మాట్లాడుతూ అకాడమీ చీఫ్ కోచ్ ఇనమకాని శరత్ కుమార్ మరియు కోచ్ రోసారియో అరుణ్ బాబు అనుభవాన్ని ఉపయోగించు కొని స్కేటర్లు అందరూ ఉన్నంత శిఖరాలను అదిరోహించాలనీ ఆకాంక్షించారు. మరియు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన స్కేటర్లను సత్కరించారు . ఈ సందర్భంగా



డా.డి.భగీరథ్ ఆర్ఎస్ఎఫ్ఐ కోశాధికారి, సి.నీలిమ అధ్యక్షురాలు ఆర్ఎస్ఎజి మరియు జాస్తి హరిబాబు కోశాధికారి ఆర్ఎస్ఎజి శుభాభివందనాలు తెలియజేసారు. అతిథులను శరత్ , అరుణ్ బాబు , రాహుల్ మరియు స్కేటర్ల తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు.

# ఆర్ బి కె లో రెడీగా భూసారం పెంచే పచ్చిరొట్టి విత్తనాలు

ఈపూరు, మేజర్‌న్యూస్
పచ్చిరొట్ట విత్తనాలు మండలం లో అన్ని రైతు భరోసా కేంద్రాల్లో పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో వున్నయని మండల వ్యవసాయ అధికారి రామారవు శనివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు.ఈ సండగర్భంగా ఆయన భూసారాన్ని పరిరక్షించుకోవాలంటే పచ్చిరొట్టి తప్పని సరిగా ప్రతిఒక్కరు పొలంలో సాగుచేయాలన్నారు.తద్వారా భూమి సారవంతంగా తయారయి అధిక దిగుబడులు ఇవ్వటానికి దోహద పడుతుందన్నారు.పచ్చిరొట్టి విత్తనాలు అయిన జీలుగ 77 క్వింటాలు, జనుము 87 క్వింటాలు అందుబాటులో ఉన్నట్టు ఆయన తెలిపారు.మండలం లోని అందరూ రైతు సోదరులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్లన్నారు.వీటిని తీసుకెళ్ళాలనుకునే రైతులు పట్టాదారు పాస్ బుక్,ఆధార్ కార్డుల జిరాక్స్ లు తీసుకొని ఆర్ బి కే సెంటర్లకి వెళ్ళి పచ్చిరొట్టి విత్తనాలు తీసుకు వెళ్లాలని తెలియజేసారు.

UGC NET / SET other competitive exams

# COMPUTER TERMINOLOGY

(Continued from previous week...)

**Reciprocal Links** - Reciprocal links are mutually agreed upon links between two websites. For example, site A embeds an active link to site B, which in return embeds an active link back to site A. Reciprocal links are typically used to establish a relationship between websites and to boost search engine ranking. As a result of webmasters using reciprocal links to attempt to manipulate search engine ratings, Google and other search engines are actively discouraging the use of reciprocal link building, penalizing websites that abuse them.

**SEO** - SEO is an acronym for Search Engine Optimization. It is an expensive endeavor to make web pages rank as highly as possible in search engines.

**Social Media** - Social Media refers to various websites and applications whose main purpose is to support and facilitate online social networking. The most popular examples of social media include Twitter, Facebook, Instagram, and Reddit.

**Spam/Spamming** - Spam typically refers to unsolicited junk mail and blog comments. Spam can consist of legitimate advertisements for products and services, or may be part of an online scamming operation. Spamming refers to the bulk dissemination of spam posts, or the repetitive posting of spam on public forums.

**Tag** - Tags are a formatting tool used in HTML and XML markup languages to indicate how content will be displayed on a given web page. Tags are commonly used to indicate headers, fonts, line breaks, tables, etc. For example, if you want a portion of a sentence to appear emphasized on a web page you would markup the content as follows: "if you want a portion of a sentence to appear <em>emphasized</em> on a web page you would markup the content as follows."

**Telnet** - Telnet is a user command and TCP/IP protocol that allows one to remotely access another computer. Using a Unix server and a text-based interface one can gain access to certain resources on an off-site computer system, including the home directory, email accounts, and FTP files.

**URL** - URL is an acronym for Uniform Resource Locator. A URL indicates the location of a web page or other kinds of data on the web, allowing users to quickly and accurately access online content.

**Website** - A website is a virtual location on the internet typically consisting of one or more web pages.

**Wiki** - Derived from the Hawaiian phrase "Wiki Wiki," meaning fast or quick, a wiki is any website that allows or encourages users to add or modify online content. The most recognizable example of a wiki is Wikipedia, the online encyclopedia edited and maintained through the collaborative efforts of the site's visitors.

**Zone Files** - Zone files are simple text files stored on name servers containing the identifying data pertaining to specific domain names. Each zone file contains a complete DNS record of the domain name in question, including a full mapping of the domain name to its related IP address. Zone files are easily altered or modified, which can result in a website being rendered unresponsive or redirected to a spam or malware infected spoofing site. Consequently, zone files need to stored on highly secure servers.

# పోలీసులు రీచార్జ్ అయ్యారు

-శాంతి భద్రతలు రిస్టోర్ చేస్తాం
అల్లర్లు సృష్టిస్తే కఠినంగా ఉంటాం
-సత్తెనపల్లి పోలీస్ ఫ్లాగ్ మార్చ్‌లో
జిల్లా కలెక్టర్, ఎస్పీ హెచ్చరికలు







సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల రోజు జరిగిన అలర్లు, గొడవల వల్ల దేశం మొత్తం పల్నాడు వైపు చూసింది.ఆ రోజు జరిగిన సంఘటనల కారణంగా జిల్లాకు చెడ్డ పేరు వచ్చింది. గొడవలకు కారకులైన 300 మందిపై కేసులు నమోదు చేశాం.1300 మందిని అరెస్టు చేశాం,ఇక్కడ జైలు సరిపోక రాజమండ్రి జైలుకు తరలించాల్సి వచ్చింది. పార్టీలు, నాయకులు అంటూ వారిపై అభిమానంతో గొడవల్లో తలదుర్చితే జీవితం నాశనం అవుతుంది.పోలీస్ కేసు ఉంటే ఉద్యోగం రాదు,కేసుల వల్ల ఆర్థికంగా కూడా ఎంతో నష్టం వాటిల్లుతుంది.పోలీసులు రీచార్జ్ అయ్యారు.

**శాంతి భద్రతలు రిస్టోర్ చేస్తాం, అల్లర్లు సృష్టిస్తే కఠినంగా ఉంటాం అని పల్నాడు జిల్లా కలెక్టర్** లత్కర్ శ్రీకేశ్ బాలాజీ, ఎస్పీ మల్లికా గర్గ్ సత్తెనపల్లి పట్టణంలో జరిగిన పోలీస్ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో వ్యాఖ్యానించారు.రాష్ట్ర,కేంద్ర పోలీస్ బలగాలు 3000 మంది జిల్లాల్లో మొహరిస్తున్నాయని చెప్పారు.జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉందని రేపటి నుంచి అవి కఠిన తరం చేస్తామని తెలిపారు కౌంటింగ్ రోజు ఎటువంటి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. కౌంటింగ్ పూర్తయిన తర్వాత ర్యాలీలకు, సభలకి అనుమతులు లేవని చెప్పారు. రెండవ తేదీ నుంచి 5వ తేదీ వరకు ఏలాంటి వ్యాపార దుకాణాలు తెరవడానికి వీలులేదని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లాకు తిరిగి మంచి పేరు తీసుకురావాలని,కౌంటింగ్ సక్రమంగా పూర్తవ్వాలని, ప్రజలు శాంతియుతంగా మెలగాలని కలెక్టర్, ఎస్పీలు పిలుపునిచ్చారు.

## పట్టణంలో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు





వినుకొండ మేజర్ న్యూస్:-పట్టణంలోని గుంటి ఆంజనేయ స్వామి గుడిలో రెండోరోజు భక్తులు హనుమాన్ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు.వేకువజామున నాలుగు గంటల నుండి స్వామివారికి సకల లోక కళ్యాణార్థం హనుమంత్ మూల వస్త్రముతో మాన్య సూక్తి విధానముగా ప్రత్యేక అభిషేకములు, పుష్ప మాలా అలంకరణములు,వేద పండితులచే లక్ష నాగవల్లి అర్చన నిర్వహించారు. దీక్షా స్వాములచే సామూహిక హనుమంత్ వ్రత మహోత్సవము అత్యంత వైభవ వేతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు మక్కిన మల్లికార్జునరావు బృందం పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన ఆలయ కమిటీ వారు భక్తులకొరకు ఏర్పాటుచేసిన అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమన్ నారాయణ ఆనందచార్యులు శ్రీమన్నారాయణ, జయ చంద్ పాల్గొని పూజలు నిర్వహించారు.

## కౌంటింగ్ రోజు ఒక్కకేసు నమోదు అయినా రౌడీషీట్ పెట్టడంలో వెనుకాడం

### ఎస్పి మల్లికా గర్గ్



పెదకూరపాడు మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని అమరావతిలో అవగాహన కార్యక్రమంలో జిల్లా యస్ పి మల్లికా గార్గ్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గం లో పోలింగ్ రోజు కొన్ని గొడవలు,కొట్లాటలు జరిగాయి పల్నాడు జిల్లాలో పోలింగ్ తరువాత జరుగనున్న కౌంటింగ్ ప్రక్రియ పై ప్రజల్లో అనుమానాలు తలెత్తుతున్నాయ్ అదేవిధంగా పోలింగ్ రోజు జరిగిన ఘటనలే నిదర్శనం. కౌంటింగ్ ప్రక్రియను సవాల్‌గా తీసుకున్నాం జిల్లాలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు గొడవలు పడకుండాకౌంటింగ్ ముగిసే వరకు పోలీసులకు సహకరించాలి ఆమె కోరారు. ఎలాంటి ఘర్షణలకు దిగినా ఎవరినీ వదిలిపెట్టం కౌంటింగ్ రోజు ఒక్కకేసు నమోదు అయినా రౌడీషీట్ పెట్టడంలో వెనుకాడం ఆమె హెచ్చరించారు పెద్దలు యువతకు మంచి సందేశం ఇవ్వాలి,ఆవేశాలకు పోయి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని తెలపాలి. యువతకు భవిష్యత్తులో ప్రతి ఒక్కరికీ పోలీస్ యన్ ఓ సీ అవసరమవుతుంది. కేసులు నమోదు చేసుకుని భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు. యస్ పి మల్లికా గార్గ్ తెలియజేశారు.

## మార్నింగ్ విజిట్‌లో పట్టణంలో పరిశీలన కమిషనర్



నరసరావుపేట మేజర్‌న్యూస్: నరసరావుపేట పురుపాల సంఘం పరిధిలో మున్సిపల్ కమిషనర్ సి రవిచంద్ర రెడ్డి మార్నింగ్ విజిట్లో భాగంగా పట్టణంలోని 25 వార్డు పెద్ద చెరువు మరియు 32 వ వార్డు బరంపేట సీసాల బజారు మిట్టబజార్ పరిసర ప్రాంతాల నందు పర్యటన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డు శానిటేషన్ సెక్రటరీలు అవార్డు సంబంధించి శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలని తెలియజేశారు అదేవిధంగా వార్డు పరిసర ప్రాంతాల్లో రోడ్డుకి అడ్డంగా ఉన్నటువంటి పిచ్చి మొక్కలను చెట్లను పాద చార్యులకు మరియు వాహనదారులకు అడ్డం లేకుండా వాటిని తొలగించుకోవాలని, గార్బేజ్ కలెక్షన్ డోర్ టు డోర్ ప్రతిరోజు చేసే విధంగా చూసుకోవాలని కాలువలు కూడా శుభ్రంగా చేసుకోవాలని తెలియజేశారు అదేవిధంగా మీకు కావలు శుభ్రం చేయడంలో కాలువలపై ఏ విధమైన ఆక్రమణలు ఉంటే సంబంధిత టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌కి తెలియజేసినట్లయితే వారు వాటిని క్లియర్ చేస్తారు కనుక ప్రతి ఒక్కరు మీ వార్డ్ లో సమస్యలను నోట్ చేసుకొని సంబంధిత టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కి తెలియజేయాలని తెలియజేశారు. ప్రతి సెక్రటరీ తమ వార్డులో చేసేటటువంటి పనులకు సంబంధించి పని చేసే ముందు, పనిచేసిన తరువాత ఫోటోలు పెట్టవలసినదిగా తెలియజేశారు సదరు కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ నరసింహారావు మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రాములు నాయక్ శానిటేషన్ ఇన్స్పెక్టర్లు రామకోటయ్య గారు వెంకటేశ్వర్లు మరియు సచివాలయ సెక్రటరీలు పాల్గొన్నారు.

## వైసీపీ నియంత పాలనకు సమాధి కట్టేసిన ప్రజలు.జీవీ ఆంజనేయులు



వినుకొండ మేజర్‌న్యూస్: అధికార వైసీపీ అరాచక నియంత పాలనకు రాష్ట్ర ప్రజలు శాశ్వత సమాధి కట్టే శారన్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు శనివారం ప్రకటన ద్వారా తెలియజేసారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వైసీపీ అయిదేళ్ల వైఫల్యాలు,ప్రజల్ని పీడించుకు తిన్న విధానాలే వారి దారుణ పరాజయానికి కారణమన్నారు.శనివారం విడుదలైన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలపై ఈ మేరకు విజ్ఞతతో తీర్పు ఇచ్చిన ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు గాలికి వదిలేసి, అమరావతిని విధ్వంసం చేసి,ఉద్యోగాల ఊసే లేకుండా, నిరుద్యోగుల ఉసురు పోసుకున్న ముఖ్య మంత్రి జగన్‌రెడ్డికి ప్రజలంతా తగిన శాస్తే చేశారన్నారు.ఇదే విషయం తెలుగుదేశం పార్టీ తరఫున తాము మొదట్నుంచీ చెబుతూనే ఉన్నామని,ఎన్నికల ముందు వచ్చిన 15 సర్వేల వరకు కూటమికే ఏకపక్షంగా ఆధిక్యం కట్టబెట్టాయని గుర్తు చేశారు.పోలింగ్ రోజు రికార్డు స్థాయిలో నమోదైన ఓటింగ్,అంతకు ముందు పోటెత్తిన పోస్టల్ బ్యాలెట్లు కూడా వైకాపా ఓటమిని అప్పుడే నిశ్చయం చేశాయన్నారు.అదే సమయంలో వినుకొండ నియోజకవర్గానికి భూబకాసురుడిలా మారిన బొల్లా బ్రహ్మనాయుడు నుంచి విముక్తి కల్పిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.వినుకొండ నియోజకర్గం చరిత్రలోనే ఎన్న డూ లేని స్థాయి ఆధిక్యంతో బొల్లాపై విజయం సాధించబోతున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 150కిపైగా స్థానాలతో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని స్పష్టం చేశారు.

## టిడిపి గెలుపు కోసం మొక్కులు తీర్చుకున్న శ్రేణులు



వినుకొండ మేజర్‌న్యూస్: బొల్లాపల్లి మండలం మొగచింతలపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, వినుకొండ శాసనసభ్యులుగా జీవి ఆంజనేయులు గెలుపొందాలని ఆంజనేయ స్వామీ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కును తీర్చుకున్నారు. తఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాక్షసపాలన అంతమొందించి రాముడు పాలన రావాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.